బహుమతిని అందజేస్తున్న ఎస్పీ జగదీష్

విద్యుత్ బిల్లుల మోత....!

♦ట్రూఅప్, సర్దుబాటు ఛార్జీల బాదుడు ♦వైసిపి బాటలోనే కూటమి ప్రభుత్వం

♦డిసెంబర్ బిల్లులో రూ.150 నుంచి రూ.350 వరకూ పెరుగుదల

♦వినియోదారులు విలవిల ♦జనవరి నుంచి మరో బాదుడుకు రంగం సిద్ధం

పట్టణంలోని ఆర్‌టిసి కాలనీలో మహబూబ్ దౌల అనే విశ్రాంత ఉద్యోగి నివాసం ఉంటున్నారు. ఇతనికి వచ్చే పెన్షన్ పైనే కుటుంబం ఆధారపడింది. గత నెల కరెంటు బిల్లు కన్న ఈ నెల బిల్లు రూ.220 అదనంగా పెరిగింది. బిల్లును చూసి మహబూబ్‌దౌలా షాక్‌కు గురయ్యాడు.

హిందూపురం రూరల్ మండలం చౌళూరు గ్రామంలో నివాసం ఉంటున్న రవి కుమార్ అనే వ్యక్తి తూమకుంట పారిశ్రామిక వాడలోని ఓ పరిశ్రమలో కార్మికుడిగా పని చేస్తున్నాడు. ఇతనికి వచ్చే అరకొర వేతనంతో కుటుంబాన్ని నెట్టుకువస్తున్నాడు. గత నెల కరెంటు బిల్లుతో పోల్చితే ఈ నెల రూ.160 వరకు అదనంగా పెరిగింది.

ఇలా వీరిద్దరే కాదు బడుగు, బలహీన నిరుపేదలు ఈ నెల తమకు వచ్చిన విద్యుత్ బిల్లులను చూసి ఖంగుతిన్నారు. విద్యుత్‌ను కాదు బిల్లును ముట్టుకుంటేనే షాక్ కొడుతోందని వారు వాపోతున్నారు.

అధికారంలోకి వస్తే విద్యుత్ ఛార్జీలు పెంచం...అవసరమైతే తగ్గిస్తాం అంటు ఎన్నికల సమయంలో చంద్రబాబు నాయుడు ఊదర గొట్టారు. అయితే ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఇందన సర్దుబాటు పేరుతో వచ్చే రెండు సంవత్సరాల్లో సుమారు రూ.350 కోట్ల దాకా అదనంగా దండు కోవడానికి రంగం సిద్ధం చేశారు.

ప్రజాశక్తి-హిందూపురం

ప్రజాశక్తి-హిందూపురం

విద్యుత్ బిల్లులు చూసి జనం షాక్‌కు గురవుతున్నారు. ట్రూఅప్, సర్దుబాటు ఛార్జీల పేరుతో కూటమి ప్రభుత్వం జనంపై పెనుభారం మోపింది. గత నెల బిల్లుకంటే విద్యుత్ వాడకాన్ని బట్టి ఈనెల రూ.150 నుంచి రూ.350 వరకూ అదనంగా వచ్చింది. డిసెంబర్ రెండో తేదీ నుంచి విద్యుత్ శాఖ కరెంటు బిల్లులు తీస్తోంది. ఆ బిల్లులు చూసి సామాన్యులు హడలిపోతున్నారు. అప్పుడు వైసిపి.. ఇప్పుడు కూటమి ప్రభుత్వం తమపై విద్యుత్ భారాలు మోపుతున్నాయని విమర్శిస్తున్నారు. గతేడాది వాడుకున్న విద్యుత్‌కు సంబంధించి ప్రభుత్వం ప్రజలపై ట్రూ అప్, సర్దుబాటు భారం మోపింది. డిసెంబర్‌లో ఇస్తున్న బిల్లుల నుంచి ఈ బాదుడు మొదలుపెట్టింది. జనవరిలో అదనంగా మరో ఛార్జీ మోతకు ఇప్పటికే అన్నీ సిద్ధం చేసినట్లు తెలుస్తోంది. దీంతో జనానికి ఏం చేయాలో తెలియని పరిస్థితి నెలకొంది. ఉమ్మడి అనంతపురం జిల్లా వ్యాప్తంగా దాదాపు 13 లక్షలకు పైగా గృహ విద్యుత్ కనెక్షన్లు ఉన్నాయి. వీటిలో మూడొంతుల విద్యుత్ కనెక్షన్లు సామాన్య, మధ్యతరగతి ప్రజానీకానివే. రెక్కాడితేగాని, డొక్కాడని కుటుంబాలు అనేకం ఉన్నాయి. విద్యుత్ బిల్లుల పేరుతో ప్రభుత్వాలు జనాన్ని పీక్కుతింటున్నాయి. వాడుకున్న కరెంటుకు కాకుండా ఫిక్స్‌డ్ ఛార్జీ, కస్టమర్ ఛార్జీ, ఇడి, సర్‌ఛార్జి, ఇడి ఐఎన్‌టి, ఎఫ్‌పిపిసిఎ, ఎఫ్‌పిపిసిఎ 2 ఛార్జీల పేరుతో వీర బాదుడు బాదుతోంది. హిందూపురం పట్టణంలో ఓ మధ్యతరగతి కుటుంబం నవంబర్‌లో 178 యూనిట్లు కరెంటు వాడుకోగా రూ.735 వచ్చింది. వాడుకుంటున్న కరెంటుకు కాకుండా అదనపు ఛార్జీల కింద మరో రూ.360 వేయడంతో విద్యుత్ బిల్లు రూ.1095 వచ్చింది. వచ్చిన కరెంటు బిల్లును మూడొంతులుగా విభజిస్తే అందులో ఒకవంతు అదనపు ఛార్జీల భారమే ఉండటంతో ఆ కుటుంబం లబోదిబోమంటోంది. వాడుకున్న కరెంటుకు, వస్తున్న బిల్లుకు సంబంధం లేకుండాపోయిందని ప్రజలు వాపోతున్నారు. శీతాకాలంలో విద్యుత్ వాడకం తక్కువగా ఉంటుంది. ఇప్పుడు ఇంత పెద్ద మొత్తంలో బిల్లు వస్తే వేసవిలో పరిస్థితి ఏమిటనే భయం అందరినీ వెంటాడుతోంది. చిరువ్యాపారులు సైతం కరెంటు బిల్లులు చూసి గుండెలు బాదుకుంటున్నారు. విద్యుత్ భారాల విషయంలో ప్రభుత్వం తీరు సర్వత్రా చర్చనీయాంశంగా మారింది. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు విద్యుత్ ఛార్జీల పెంపుదలపై అప్పటి వైసిపి ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు చేసిన టిడిపి, బిజెపి, జనసేన ఇప్పుడు కూటమి కింద అధికారంలోకి వచ్చిన తర్వాత మరింత దారుణంగా వ్యవహరిస్తున్న పరిస్థితి కన్పిస్తోంది. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ఒకలా.. అధికారంలోకి వచ్చాక మరోలా రాజకీయ పార్టీలు వ్యవహరిస్తున్నాయనే చర్చ జనాల్లో సాగుతోంది.

ఆదాయం అంతంత మాత్రం.. ధరలు మాత్రం ఆకాశంలో..

సామాన్య ప్రజానీకం ఆదాయాల్లో మాత్రం పెరుగుదల ఉండటం లేదు. నిత్యావసర వస్తువుల నుంచి కూరగాయల ధరలు వరకూ అన్నింటి ధరలూ ఆకాశాన్నంటుతున్నాయి. పెట్రోల్, డీజిల్ ధరలు సెంచరీ దాటేసిన పరిస్థితి ఉంది. కందిపప్పు, మినపప్పు వంటి ధరలు కిలో దాదాపు రూ.180 వరకూ పలుకుతున్నాయి. వంటనూనె కిలో రూ.140కుపైనే ఉంది. ఉల్లిపాయలు కిలో రూ.50కిపైనే పలుకుతున్నాయి. ఇతర కూరగాయల ధరలు కిలో రూ.40 నుంచి రూ.80 వరకూ పెరిగిన పరిస్థితి ఉంది. మరోపక్క విద్యుత్ ఛార్జీల పెంపుతో సామాన్య ప్రజానీకం విలవిల్లాడుతోంది. పెను భారాలు మోపుతూ పాలకులు వ్యవహరిస్తున్న తీరుపై జనాగ్రహం పెల్లుబికుతోంది. వైసిపి ఓటమికి ప్రధాన కారణం తొమ్మిది సార్లు విద్యుత్ ఛార్జీలు పెంచడమే. ఇప్పుడు కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఆరు నెలల్లోనే అదనపు ఛార్జీల పేరుతో రెండు సార్లు విద్యుత్ ఛార్జీల మోత మోగించింది. దీంతో కూటమి ప్రభుత్వంపై జనాల్లో తీవ్ర అసంతృప్తి వ్యక్తమవుతోంది.



CALL 1912
CUSTOMER CARE 24/7
APSPDCL
Demand / Disconnection notice
(As per APERC Reg No.5 of 2004)

CIRCLE	ANANTHAPUR
BILL DATE	06-12-24 11:09
BILL NO	73118061211094011224
NAME	KRISHNA MURTHY D
USC NO	7311101017597
Aadhar Number	XXXXXXXX7680
Mobile Number	XXXXXX2227
SECTION	HINDUPUR-D1
Bill Method	IrDA
METER NO	34724847
Meter Type	IRDA
DTR Code	307311130021
POS	DOMESTIC (A)
CAT:LT1 SUB CAT:0 PH :1	
CONTRACTED LOAD	.99

BILL PERIOD	06.12.24 PRESENT	06.11.24 PREVIOUS
MTR STATUS	01	01
KWH	8642.0	8464
KVAH	0	0
SOLAR	0.0	0
OLD MTR KWH		0
OLD MTR KVAH		0

BILLED UNITS	178.0/0.0
AVERAGE UNITS	215
SOLAR UNITS	0.0
NET UNITS :	178.0
RECORDED M.D : 1.0	MF :1
MIN/ENERGY CHRGS	735.00
FIXED CHARGES	10.00
CUSTOMER CHARGES	50.00
ELECTRICITY DUTY	10.68
FPPCA(2022_04)	92.28
FPPCA(2024_10)	93.20
INTEREST ON ED	0.01
SURCHARGE	25.00
OTHER CHARGES	0.00
ADJUSTMENTS	0.00
TrueUp Charges(29/36)	79.16
AP GOVT SUBSIDY	0.00
Loss/Gain (+ / -)	-0.33
BILL AMT	Rs.1095.00
ARREARS	0.00
TOTAL DUE	Rs.1095.00
AGL Demand	0.00
ACD Amount	0.00
Development Charges	0.00
DUE DATE	21-Dec-2024
DISCONNECTION DATE	06-Jan-2025
LAST PAID :1359 on	28-11-2024
SD Available	100.00
AEE Contact	9440813294

Make Digitalpaymentusing Web/Mob ileapp

క్రిష్ణమూర్తి అనే వ్యక్తి ఇంటికి వచ్చిన కరెంటు బిల్లు

ఒక్కసారిగా బిల్లు రూ.220 పెరిగింది

గత నెల విద్యుత్ బిల్లుకంటే డిసెంబర్ నెలలో తీసిన విద్యుత్ బిల్లు రూ.220 ఎక్కువ వచ్చింది. ఒక్కసారిగా అంత పెరిగితే మధ్యతరగతి కుటుంబాలు ఏవిధంగా భరిస్తాయి. కరెంటు బిల్లు విషయంలో మాలాంటి మధ్యతరగతి కుటుంబాలు నలిగిపోతున్నాయి.

మహబూబ్ దౌలా ,
వినియోగదారుడు, హిందూపురం

అదనపు ఛార్జీలను ఉపసంహరించుకోవాలి

అదనపు ఛార్జీలు భరించలేకపోతున్నాం. వాడుకున్న కరెంటు కంటే అదనపు ఛార్జీల భారంతో నలిగిపోతున్నాం. అనేక ఛార్జీల పేరుతో భారం వేస్తున్నారు. గత నెల బిల్లుకంటే ఈ నెల బిల్లులో రూ.160 వరకూ అదనపు ఛార్జీల భారం పడింది. అదనపు ఛార్జీలు భరించలేని స్థాయికి చేరాయి. ప్రభుత్వాలు మారినా భారాలు మాత్రం తగ్గలేదు. ఇలాగైతే సామాన్యులు ఎలా బతకాలో ప్రభుత్వమే చెప్పాలి.

రవి కుమార్,
వినియోగదారుడు, చౌళూరు

వైసిపి బాటలోనే కూటమి ప్రభుత్వం

వైసిపి బాటలోనే కూటమి ప్రభుత్వం పయనిస్తోంది. కూటమి ప్రభుత్వం విద్యుత్ ఛార్జీల పేరుతో అడ్డంగా దోచుకుంటోంది. దీనిని కాంగ్రెస్ పార్టీ తీవ్రంగా వ్యతిరేకిస్తోంది. పెంచిన విద్యుత్ ఛార్జీలను వెంటనే తగ్గించాలి.

ఇనాయతుల్లా
కాంగ్రెస్‌పార్టీ జిల్లా అధ్యక్షులు

సర్దుబాటు పేరుతో దోపిడీ

కూటమి ప్రభుత్వం విద్యుత్ సర్దుబాటు పేరుతో జనాన్ని దోచుకోవడం తగదు. ప్రతి పక్షంలో ఉన్న సమయంలో విద్యుత్ ఛార్జీలపై బాదుడే బాదుడు కార్యక్రమం చేపట్టి, అధికారంలోకి వచ్చిన వెంటనే గత ప్రభుత్వం కన్నా అదనంగా విద్యుత్ ఛార్జీలు బాదుతున్నారు. వెంటనే వీటిని ఉపసంమరించుకోవాలి. లేని పక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతాం

ఇఎస్. వెంకటేష్
సిఐటియు సత్యసాయి జిల్లా ప్రధాన కార్యదర్శి

పోలీసుశాఖ ప్రతిష్టను పెంచుదాం

ఎస్పీ పి.జగదీష్

ప్రజాశక్తి -అనంతపురం క్రైం

పోలీసు శాఖ ప్రతిష్ట పెంచేలా సమిష్టిగా విధులు నిర్వర్తించుదామని ఎస్పీ పి.జగదీష్ పిలుపునిచ్చారు. అనంతపురం జిల్లా పోలీసు పరేడ్ మైదానంలో శుక్రవారం 62 వ హోంగార్డుల ఆవిర్భావ దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా ఎస్పీ పి.జగదీష్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ముందుగా సాయుధ హోంగార్డుల ప్లటూన్ల నుండి గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం ఎస్పీ మాట్లాడుతూ 1940 దశకంలో వలంటీర్ వ్యవస్థగా ఏర్పాటైన హోంగార్డు వ్యవస్థ ప్రస్తుతం పోలీసుశాఖలో కీలకంగా మారిందన్నారు. వారు పోలీసులతో సమానంగా సేవలు అందిస్తుండటం అభినందనీయం. సాధారణ డ్యూటీల మొదలు క్లిష్టతర విధుల వరకు అన్నింటా చక్కగా పని చేస్తున్నారన్నారు. పనికి తగ్గట్టు రివార్డులు, ప్రశంసలు ఉంటున్నాయన్నారు. జిల్లాలో పోలీసులతో పాటు హోంగార్డుల సంక్షేమం కోసం పలు చర్యలు చేపట్టామన్నారు.

హోంగార్డుల గ్రీవేన్స్ స్వీకరణ

హోంగార్డుల వ్యవస్థాపక దినోత్సవాన్ని పురస్కరించుకుని ప్రత్యేకించి హోంగార్డులు ఎదుర్కొంటున్న సమస్యలపై జిల్లా ఎస్పీ ప్రత్యేకంగా దర్బార్ నిర్వహించి ఫిర్యాదులు స్వీకరించారు. జిల్లా పోలీసుశాఖ వడ్డీ లేకుండా హోంగార్డులకు ఇచ్చే రుణాలను అధికం చేయాలని, కాంట్రాక్టు, అవుట్ సోర్సింగ్ ఉద్యోగుల తరహాలో పిఎఫ్ వర్తింపజేయాలని ఇలా వివిధ సమస్యలపై పిటీషన్లు ఇచ్చారు. ఈ సమస్యలన్నింటినీ పరిశీలించి సాధ్యాసాధ్యాలను బట్టి త్వరితగతిన పరిష్కరిస్తామని ఎస్పీ భరోసా ఇచ్చారు. అనంతరం హోంగార్డులకు నిర్వహించిన స్పోర్ట్స్ మీట్‌లోని విజేతలకు మెమొంటోలు ప్రదానం చేశారు. ఈకార్యక్రమంలో ఎఆర్ అదనపు ఎస్పీ ఇలియాజ్ బాషా, అనంతపురం రూరల్ డీఎస్పీ వెంకటేష్, ఏ.ఆర్ డీఎస్పీ నీలకంఠేశ్వరరెడ్డి, సిఐలు శ్రీకాంత్, శేఖర్, ఆర్ఐ రాముడు, ఆర్ ఎస్ఐలు జాఫర్, మగ్బూల్, జిల్లా పోలీసు అధికారుల సంఘం అడహక్ కమిటీ సభ్యులు సాకే త్రిలోక్ నాథ్, సుధాకర్ రెడ్డి, గాండ్ల హరినాథ్, తేజ్ పాల్, లక్ష్మినారాయణ, ఆనంద్, మసూద్, రిపీటర్ నాగరాజు, జిల్లాలోని హోంగార్డులు, ఏ.ఆర్ పోలీసులు, తదితరులు పాల్గొన్నారు.

విప్ కాలవ శ్రీనివాసులుకు సమస్యలను వివరిస్తున్న సిఐటియు నాయకులు మల్లికార్జున

ఇంజినీరింగ్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

విప్ కాలవకు సిఐటియు నాయకుల వినతి

ప్రజాశక్తి-రాయదుర్గం

రాయదుర్గం పురపాలక సంఘంలో పని చేస్తున్న ఇంజినీరింగ్ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి బి.మల్లికార్జున కోరారు. ఈమేరకు శుక్రవారం స్థానిక విప్ కాలవ శ్రీనివాసులు నివాసంలో కార్మికులతో కలిసి విప్‌నకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అనేక సంవత్సరాలుగా పురపాలక సంఘాన్ని నమ్ముకుని ఇంజినీరింగ్ కార్మికులు చాలీచాలని వేతనాలతో విధులు నిర్వహిస్తున్నారన్నారు. ప్రభుత్వాలు మారుతున్నా కార్మికుల జీవితాలు మాత్రం మారడం లేదన్నారు. ఈనేపథ్యంలో కుటుంబాలను పోషించుకోలేని క్లిష్ట పరిస్థితుల్లో ఇంజనీరింగ్ కార్మికులు ఉన్నారని ఆవేదనను వ్యక్తం చేశారు. నిత్యం ప్రమాదకర పరిస్థితులలో పనిచేసే ఇంజనీరింగ్ కార్మికులకు కేవలం రూ.15వేల నెలసరి వేతనంతో కుటుంబాలను పోషించుకోలేకపోతున్నారన్నారు. కావున ఇంజినీరింగ్ కార్మికులకు జీవో 36 ప్రకారం కనీస వేతనం రూ.21వేలు ఇవ్వాలని, వారి ఉద్యోగం క్రమబద్ధీకరణ చేసేలా వారి సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి న్యాయం చేయాలని కోరారు. అందుకు స్పందించిన విప్ కాలవ శ్రీనివాసులు మాట్లాడుతూ కచ్చితంగా మున్సిపల్ ఇంజనీరింగ్ కార్మికులకు న్యాయం జరిగే విధంగా కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఇంజనీరింగ్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు తిప్పేరుద్ర, నాయకులు నరసింహులు, మైలారి, గోపాల, ఇస్మాయిల్, సీనప్ప, కిరణ్, ఓబన్న, పారిశుధ్య విభాగం నాయకులు మల్లేష్, తదితరులు పాల్గొన్నారు.

9న స్పాట్ అడ్మిషన్లు

ప్రజాశక్తి-అనంతపురం

శ్రీకృష్ణదేవరాయ విశ్వవిద్యాలయంలో బిఎడ్ కోర్సులో మిగిలిన సీట్లను స్పాట్ అడ్మిషన్ ద్వారా బర్తీ చేయనున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ జి.సోమశేఖర్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. బిఎడ్ ఎంట్రెన్స్-2024లో అర్హత సాధించిన అభ్యర్థులు తమ ఒరిజినల్ సర్టిఫికెట్లతో 9వతేదీ ఉదయం వర్సిటీలోని బిఎడ్ కళాశాలలో నేరుగా హాజరు కావాలని కోరారు. అడ్మిషన్ పొందిన విద్యార్థులు కోర్సు ఫీజును అదేరోజు చెల్లించాల్సి ఉంటుందన్నారు. ఇతర వివరాలకు www.skuniversity.ac.in వెబ్‌సైట్‌ను చూడాలని కోరారు.

మడేనహళ్లిలో సమస్యలు పరిష్కరించాలి

సిపిఎం మండల కార్యదర్శి ఎన్.లోకేష్

ప్రజాశక్తి-డి.హీరేహాల్

మండలంలోని మడేనల్లి గ్రామంలో నెలకొన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని సిపిఎం మండల కార్యదర్శి ఎన్.లోకేష్ శుక్రవారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. ముఖ్యంగా గ్రామంలో పారిశుధ్యం పడకేసిందన్నారు. దీంతో ప్రజలు రోగాల బారిన పడుతున్నారన్నారు. అధికారుల నిర్లక్ష్యం వలల్లే మడేనహళ్లిలో పారిశుధ్య లోపిస్తోందన్నారు. గ్రామంలో పర్యటించి పారిశుధ్యాన్ని పర్యవేక్షించాల్సిన పంచాయతీ సెక్రటరీ పట్టించుకోవడం లేదన్నారు. దీంతో విషజ్వరాల వల్ల ఇప్పటికే ఇద్దరు చిన్నారులు మృత్యువాత పడ్డారని ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామంలో రోడ్లపైనే మురికినీరు ప్రవహిస్తున్నా పట్టించుకునే వారు లేకుండా పోయారన్నారు. మంచినీటి ట్యాంకుల శుభ్రాన్ని గాలికి వదిలేశారన్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి గ్రామంలో పారిశుధ్యాన్ని మెరుగుపరిచి ప్రజలకు కాపాడాలని డిమాండ్ చేశారు.

దెబ్బతిన్న పంటలను పరిశీలించాలని వినతి

ప్రజాశక్తి-తాడిపత్రి రూరల్

అధికారికి వినతిపత్రం అందజేస్తున్న రైతుసంఘం నాయకులు రాజారామిరెడ్డి, తదితరులు

మండల పరిధిలో వర్షాలకు దెబ్బతిన్న పంటలను వ్యవసాయ అధికారులు క్షేత్రస్థాయిలోకి వెళ్లి పరిశీలించాలని రైతుసంఘం నాయకులు రాజారామిరెడ్డి శుక్రవారం స్థానిక వ్యవసాయ శాఖ కార్యాలయంలో అధికారులకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండల వ్యాప్తంగా సాగు చేసిన ఏ పంట కూడా రైతులకు దక్కే పరిస్థితి లేదన్నారు. ముఖ్యంగా కంది పంట ఎకరాకు అర్ధ బస్తా కూడా దిగుబడి వచ్చే అవకాశం లేకుండా పోయిందన్నారు. కావున వాతావరణ పరిస్థితుల కారణంగా దెబ్బతిన్న పంటలను వ్యవసాయ అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి నష్టపరిహారాన్ని అంచనా వేసి నష్ట నివారణ చర్యలు చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం మండల కార్యదర్శితో పాటు జిల్లా కమిటీ సభ్యురాలు శిరీష ఉన్నారు.

లాకప్‌కు సంకెళ్లు

ప్రజాశక్తి -అనంతపురం క్రైం

సాధారణంగా నేరం చేసిన వాళ్లకు పోలీసులు సంకెళ్లు వేస్తారు. లేదంటే బ్రిటిష్ వారి కాలంలో లేదా పాత సినిమాల్లో లాకప్ గదులకు తాళానికి బదులుగా సంకెళ్ళు వేయడం చూస్తుంటాం. అయితే సాంకేతిక పరిజ్ఞానం అభివృద్ధి చెందిన ఈ కాలంలో కూడా లాకప్ గదులకు తాళం బదులుగా సంకెళ్ళు వేయడం ఆశ్చర్యం కలిగిస్తోంది. స్థానిక 4వ పట్టణ పోలీస్ స్టేషన్లో నిందితులను ఉంచిన లాకప్ గదికి సంకెళ్లు వేయడాన్ని స్టేషన్ కి వచ్చిన వారు వింతగా చూస్తున్నారు.

లాకప్ గదికి తాళం స్థానంలో సంకెళ్లు

'పాలిటెక్ పేస్ట్'లో విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి-అనంతపురం

నగరంలోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో నిర్వహిస్తున్న పాలిటెక్ ఫెస్ట్-2024లో పివికెకె ఐటి పాలిటెక్నిక్ కళాశాల విద్యార్థులు ఏర్పాటు చేసిన మూడు నమూనాలు రాష్ట్రస్థాయికి ఎంపికయ్యాయి. ఈ కార్యక్రమంలో 17 కళాశాలకు చెందిన విద్యార్థులు తమ నమూనాలను ప్రదర్శించారు. ఇందులో పివికెకె ఐటి పాలిటెక్నిక్ కళాశాల విద్యారులు 12 నమూనాలు ప్రదర్శించగా మూడు రాష్ట్రస్థాయికి ఎంపిక కావడం గమనార్హం. ఈ సందర్భంగా శ్రీబాలాజీ విద్యాసంస్థల ఛైర్మన్ పల్లె వెంకట కృష్ణక్రిషోర్ మాటలాడుతూ భవిష్యత్తులో తమ విద్యార్తులు ఉన్నత స్థాయికి చేరుకుంటారన్నారు. ప్రతిభ కనబరిచిన విద్యార్యుథలను పివికెకె ఐటి పాలిటెక్నిక్ కళాశాల పిన్సిపాల్ జిఎన్ఎస్ వైభవ్, సిబ్బంది అభినందించారు.

రాయదుర్గం : జిల్లాకేంద్రంలో నిర్వహించిన ప్రాంతీయ పాలిటెక్ ఫెస్ట్-2024లో రాయదుర్గం పాలిటెక్నిక్ కళాశాల విద్యార్థులు అత్యంత ప్రతిభ కనబరిచారు. ఈ పోటీలో ద్వితీయ, తృతీయ స్థానాలలో రాయదుర్గం పాలిటెక్నిక్ కళాశాల విద్యార్థులు నిలిచారు. జిల్లాస్థాయిలో మొదటి, మూడు స్థానాల్లో రెండింటిని కైవసం చేసుకుని రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైనట్లు ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.శ్రీనివాసులు తెలిపారు. ఆయా ప్రదర్శనలను ప్రాజెక్టు మెంటార్స్ పి.అలీషా కలాం, ఎల్.హర్ష, మెకానికల్ సెక్షన్ హెడ్ ఎస్.సోమలానాయక్ ఆధ్వర్యంలో నిర్వహించినట్లు తెలిపారు.

గుత్తి : టెక్ ఫెస్ట్ 2కె24 అనే సాంకేతిక పోటీల్లో గేట్స్ పాలిటెక్నిక్ విద్యార్థులు ఉత్తమ ప్రతిభ చాటారు. అనంతపురం ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో పాలి టెక్ ఫెస్ట్ జిల్లా స్థాయి పోటీలు జరిగాయి. ఇందులో జిల్లాలోని అన్ని పాలిటెక్నిక్ కళాశాలలకు చెందిన విద్యార్థులు వివిధ ప్రదర్శనలు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా గేట్స్ పాలిటెక్నిక్ కళాశాలలో మొదటి సంవత్సరం ఇసిఇ చదివే విద్యార్థులు సైఫ్ అలీ, మొహమ్మద్ అక్రమ్ లు ప్రదర్శించిన వైర్లెస్ ఎలక్ట్రిక్ వెహికల్ ఛార్జింగ్ సిస్టం అనే అంశాన్ని నిపుణులు ఎంపిక చేశారు. ఈనెల 18న జరిగే రాష్ట్రస్థాయి పాలిటెక్ ఫెస్ట్ 2కె24 పోటీలకు ఎంపికైనట్లు గేట్స్ పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపాల్ నరసింహులు తెలిపారు. ఆ పోటీల్లో తమ విద్యార్థులు ఉత్తమ ప్రతిభ చాటుతారని ఆశాభావం వ్యక్తం చేశారు. రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థులను కళాశాల కరస్పాండెంట్ వికె. పద్మావతమ్మ, డైరెక్టర్ వికె. శ్రీవాణి, ఎండి రఘునాథ్ రెడ్డి అభినందించారు.

ప్రతిభ కనబరిచిన రాయదుర్గం పాలిటెక్నిక్ కళాశాల విద్యార్థులు

మెమొంటో అందుకున్న గుత్తి 'గేట్స్' విద్యార్థులు

అంబేద్కర్ కూడలిగా నామకరణం చేయాలి

ఎమ్మెల్యేకు కెవిపిఎస్ రాష్ట్ర అధ్యక్షులు ఓ.నల్లప్ప వినతి

ప్రజాశక్తి-బుక్కరాయసముద్రం

మండల కేంద్రంలోని తహశీల్దార్ కార్యాలయం వద్ద ఉన్న కూడలికి డాక్టర్ బిఆర్.అంబేద్కర్ సర్కిల్‌గా నామకరణం చేయాలని కెవిపిఎస్ రాష్ట్ర అధ్యక్షులు ఓ.నలప్ప కోరారు. శుక్రవారం అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా మండల కేంద్రంలో అంబేద్కర్‌కు నివాళు లర్పించేందుకు వచ్చిన ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీని కెవిపిఎస్ నాయకులు శుక్రవారం కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఓ.నల్లప్ప మాట్లాడుతూ అన్నివర్గాల ప్రజల హక్కుల కోసం పోరాడి అనేక చట్టాలను రూపొందించి రాజ్యాంగంలో పొందుపరిచిన బిఆర్ అంబేద్కర్ స్మారకార్థం బుక్కరాయసముద్రం తహశీల్దార్ కార్యాలయం వద్ద ఉన్న కూడలికి అంబేద్కర్ కూడలిగా నామకరణం చేయాలని కోరారు. ఈమేరకు పంచాయతీ తీర్మానం చేసి అంబేద్కర్ నామకరణంతో కూడిన ప్రదర్శన బోర్డును ఏర్పాటు చేయాలని కోరారు. అలాగే గ్రామ పంచాయతీ కార్మికులు, హమాలీలు 2019లో వేసుకున్న గుడిసెలకు ఇళ్ల పట్టాలు ఇవ్వాలని విన్నవించారు. ఇందుకు ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించి ఆయా సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి కుళ్లాయప్ప, శివారెడ్డి, సంజీవరెడ్డి, నాగేంద్ర, నెట్టికంటయ్య, గ్రామ పంచాయతీ కార్మికుల యూనియన్ నాయకులు సుబ్రమణ్యం, ఎర్రినాగప్ప, నాగరాజు, జయప్రసాద్, వెంకటలక్ష్మి, లక్ష్మీదేవి, గంగన్న, డప్పు కళాకారుల సంఘం నాయకులు ఆర్.కొండన్న, ఇ.చిన్న ఓబులేసు, నాగరాజు, పెద్దన్న, తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యేతో మాట్లాడుతున్న కెవిపిఎస్ రాష్ట్ర అధ్యక్షులు ఓ.నల్లప్ప

పోలీసు శాఖలో పారదర్శకంగా బదిలీలు

ప్రజాశక్తి-అనంతపురం క్రైం

ఎస్పీ పి.జగదీష్ పారదర్శకత, నిబంధనలే ప్రామాణికాలుగా తీసుకుని సీనియార్టీ ఆధారంగా సిబ్బంది కోరుకున్న చోటుకే శుక్రవారం స్థాన చలనం చేశారు. శుక్రవారం స్థానిక పోలీసు కాన్ఫరెన్స్ హాలులో 30 మంది ఏఎస్సైలకు, 79 మంది హెడ్ కానిస్టేబుళ్లకు కౌన్సెలింగ్ ప్రక్రియ నిర్వహించి బదిలీ చేశారు. ఒకే పోలీసు స్టేషన్లో ఐదు సంవత్సరాలు పూర్తి చేసుకున్న సిబ్బంది జాబితాను సిద్ధం చేసి కౌన్సెలింగ్ కు పిలిచారు. ముందుగా ఒకే చోట ఐదేళ్లు పూర్తి చేసుకున్న సీనియార్టీ జాబితాను ప్రొజెక్టర్ పై ప్రదర్శింపజేశారు. జిల్లాలో ఉన్న సిబ్బంది ఖాళీలను అందులో చూయించారు. గతంలో పని చేసిన పోలీసు స్టేషన్ల వివరాలు కల్గిన ప్రతిని కూడా అందజేశారు. బదిలీల ప్రక్రియకు కొలమానమైన నిబంధనలు సిబ్బందికి ఎస్పీ స్పష్టంగా వివరించారు. అనంతరం సీనియార్టీ ప్రకారం నిబంధనలు అనుసరించి సిబ్బంది కోరుకున్న చోటుకి బదిలీ చేశారు. ఇందులో నిబంధనలు పక్కాగా అమలు చేశారు. పట్టణాలలో పని చేస్తున్న వారిని రూరల్ పోలీసు స్టేషన్లకు రూరల్ ఏరియాలలో పని చేస్తున్న వారిని పట్టణ ప్రాంతాల పోలీసు స్టేషన్లకు బదిలీ చేశారు. అదే నియోజకవర్గం కాకుండా ఇతర నియోజకవర్గాల్లోని పోలీసు స్టేషన్లకు అవకాశం కల్పించారు. ఇలా 30 మంది ఏఎస్సైలకు, 79 మంది హెడ్ కానిస్టేబుళ్లకు బదిలీ చేస్తూ అక్కడికక్కడే బదిలీ ఉత్తర్వు డి.ఒ ప్రతిని సిబ్బంది చేతికి అందజేయడం విశేషం. నేటివిటీ, సర్వీసు పర్టికులర్స్ నందు సందేహాలున్న వారికి అక్కడికక్కడే సంబంధిత డి.పి.ఒ సిబ్బంది చే నివృత్తి చేసి కౌన్సెలింగ్ జరిపారు. బదిలీల ప్రక్రియ యావత్తు పారదర్శకంగా జరగడంతో సిబ్బంది సంతృప్తి చెందారు. ఈ బదిలీల కౌన్సెలింగ్ కార్యక్రమంలో అదనపు ఎస్పీ డి.వి.రమణమూర్తి , జిల్లా పోలీసు కార్యాలయం ఏఒ, సూపరింటెండెంట్లు మరియు సిబ్బంది, జిల్లా పోలీసు అధికారుల సంఘం అడహక్ కమిటీ సభ్యులు సాకే త్రిలోక్ నాథ్, సుధాకర్ రెడ్డి, శ్రీనివాసుల నాయుడు, శివప్రసాద్, లక్ష్మినారాయణ, శివారెడ్డి, తదితరులు పాల్గొన్నారు. ర్యాంకు ఏ.ఎస్ .ఐ లు, హెడ్ కానిస్టేబుళ్లకు పారదర్శకంగా కౌన్సెలింగ్ నిర్వహించడంపై జిల్లా పోలీసు అధికారుల సంఘం అడహక్ కమిటీ సభ్యులు సాకే త్రిలోక్ నాథ్ ఆధ్వర్యంలో సభ్యులు హర్షం వ్యక్తం చేశారు.

బదిలీల కౌన్సిలింగ్ నిర్వహిస్తున్న ఎస్పీ జగదీష్

డిసిసి ఉపాధ్యక్షులుగా కోరి నాగరాజు

రాయదుర్గం : జిల్లా కాంగ్రెస్ కమిటీ ఉపాధ్యక్షులుగా రాయదుర్గం అసెంబ్లీ నియోజకవర్గానికి చెందిన కోరి నాగరాజు నియమితులయ్యారు. ఈ మేరకు డిసిసి అధ్యక్షులు జిల్లా కమిటీ కార్యవర్గ జాబితాను విడుదల చేశారు. ఈ సందర్భంగా నాగరాజు మాట్లాడుతూ తనను కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులుగా నియమించినందుకు పిసిసి అధ్యక్షులు షర్మిల, జిల్లా కమిటీ అధ్యక్షులు మధుసూదన్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.

గౌసియా బేగంకు డాక్టరేట్

అనంతపురం : స్థానిక జెఎన్‌టియు ఇంజినీరింగ్ కళాశాల కంప్యూటర్ సైన్స్, ఇంజినీరింగ్ విభాగంలో సుదీర్ఘ పరిశోధనలో భాగంగా గౌసియాబేగంకు శుక్రవారం డాక్టరేట్ ప్రదానం చేసింది. గౌసియాబేగం హైదరాబాద్‌లోని గాంధీపేట్ మహాత్మా గాంధీ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా పని చేస్తోంది. ఈనేపథ్యంలో జెఎన్‌టియు ప్రొఫెసర్ ఎపి శివకుమార్ పర్యవేక్షణలో కంప్యూటర్ సైన్స్, ఇంజినీరింగ్ విభాగంలో 'డిటేక్టింగ్ ఇంట్రషన్ టూ ఎన్సురె సెక్యూరిటీ ఇన్ బిగ్ డేటా సిస్టంమ్' అనే అంశంపై పరిశోధన చేసినందుకు గౌసియ బేగంకు డాక్టరేట్‌ను ప్రదానం చేశారు.

విద్యార్థుల భవిష్యత్తుపై అవగాహన

రాయదుర్గం : కలెక్టర్ ఆదేశాల మేరకు పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో కళాశాల ప్రిన్సిపాల్ కురుగోడు వీరేష్ ఆధ్యక్షతన శుక్రవారం భవిష్యత్తుపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఇందులో భాగంగా భవిష్యత్తు కౌన్సిలింగ్ జిల్లా కోఆర్డినేటర్ రామాంజనేయులు, బయపరెడ్డి పాల్గొని విద్యార్థులకు వీడియో రూపంలో వివరించారు.

జగన్‌ను కలిసిన నేతలు

పామిడి : మార్కెట్ యార్డు ఛైర్మన్ చెన్నకేశవరెడ్డి, వైసిపి నియోజకవర్గ సీనియర్ నాయకురాలు నైరుతీరెడ్డి, జానకిరామ్‌రెడ్డి కలిసి శుక్రవారం తాడేపల్లిగూడెంలోని నివాసంలో మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌ను తాడేపల్లిగూడెం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నియోజకవర్గ సమస్యలపై జగన్ ఆరాతీశారు.

మాజీ సీఎం జగన్‌తో నైరుతీరెడ్డి, చెన్నకేశవరెడ్డి

In The Court oF The Addl.Senior Civil Judge: Ananthapur.
O.S. 342 /2011
Between:
Kata Chandrahas (died by L.Rs)
K.Rmalakshmamma and others
...Plaintiffs
And
Kate Thimmappa (died) by L.Rs Kata Venganna and others **...Defendents**
Notice To Defendent No: 6
D6: Veluru Thippeswamy S/o Ramanna, Residing of Rayampalli Village, Rayadurgam Mandal, Ananthapuramu Dist.
పై నెంబరు కేసులో 6వ ప్రతివాది అయిన మీ హాజరు నిమిత్తం 12/12/2024 వ తేది ఉదయం 10:30 గం॥లకు వాయిదా వేసినారు. ఆ రోజు మీరు స్వతహాగా గానీ లేక వకీలు ద్వారా గానీ పై కోర్టులో హాజరై ఏమైన ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేని యెడల పై కేసు మీ పరోక్షమున తీర్మానించబడును.
(కోర్టు వారి ఉత్తర్వుల మేరకు)
D.SHYAM SUNDER, K.MOHAN RAO
Advocates, Ananthapuramu.
Cell:9440258700

IN THE COURT OF THE PRL.SENIOR CIVIL JUDGE: ANANTAPUR.
E.P. 26/2024 O.S. 272 /2012
Between:
Andhra Pragathi Grameena Bank Tarimala Branch, Rept. By Its Manager, Head Office, Kadapa. **...D.Hr/Petitioner**
And
P.L.Sudhakar & 4 Others.
...J.Drs/Respondents
To,
P.L.Sudhakar S/o Subbarayudu, D.No. 5/38 Indiramma Colony, Near Kallur Railway Station, Kallur (V), Garladinne (M).
పై దావాలో అర్జీదారుడు దావా మొత్తమును రాబట్టుకొనుటకు నీపైన డిక్రీని అమలు చేయుటకు దావా వేసియున్నారు. నీవు దావా మొత్తం చెల్లించకపోయినచో నిన్ను సివిల్ జైలుకు పంపమని కోర్టు వారిని కోరియున్నాడు. ఇందులకు నీకు ఏమైనా ఆక్షేపణలు ఉన్న యెడల పై కోర్టు వారి ఎదుట 13/12/2024వ తేది ఉదయం 10:30 గం॥లకు ఖుద్దున గాని లేక వకీలు ద్వారా గానీ హాజరై తెలుపుకొనవలెను. లేనంతట నీ పరోక్షమున తీర్మానించ బడును.
(By the order of the Court)
T.RANGA REDDY
Advocate for Petitioner.

SREE SAI SIDDARTHA COLLEGE OF EDUCATION
RAVIVENKATAM PALLE(V), TADIPATRI (M) ANANTAPUR DiSt).
Email: sreesaisiddartha.principal@gmail.com.
ADMISSION NOTIFICATION FOR SPOT (CATEGORY-A) and MANAGEMENT QUOTA (CATEGORY -B) 2024
Institutional Spot Admissions and cat 'B' (Management Quota) Admissions on 09-12-2024
The EDCET-2024 Qualified/ Not qualified/ Not appeared in CET candidates are hereby informed that the institutional spot admissions (Category -A) and Management Quota (Category -B) admissions will take up on **09-12-2024** as Per APSCHE Notification Schedule for the academic year **2024-2026**
Interested candidates may apply on or before 09.12.2024
Eligibility: 50% Aggregrate in Degree / PG(OC),
40% Aggregrate in Degree/ (BC/SC/ST)
EDCET-2024 Qualified/Not qualified.
Further details contact: **9652042689,9390857940**

పరిసరాల పరిశుభ్రతతో వ్యాధులు దూరం

ప్రజాశక్తి-డి.హీరేహాల్

పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం ద్వారా సమస్త రోగాలు దూరంగా ఉంటాయని ప్రభుత్వ వైద్యాధికారి శ్రాణ్‌కుమార్, మలేరియా సబ్ యూనిట్ అధికారి నాగేంద్ర ప్రసాద్ సూచించారు. మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో ఉన్న మడనహళ్లి గ్రామంలో ఆరోగ్య శిబిరం నిర్వహించారు. ఇందులో భాగంగా గ్రామంలో పర్యటించి దోమల లార్వా నివారణకు తొట్లలో నీటిని పారబోయించారు. డ్రైయినేజీల్లో అబెట్ మందును పిచికారీ చేయించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలు తమ ఇళ్లల్లో వారం కంటే ఎక్కువ రోజులు నీటిని నిల్వ ఉంచుకోకూడదన్నారు. వారినికి ఒకసారి నీటి తొట్లలోని నీటిని పారబోసి ఎండబెట్టుకోవాలన్నారు. అలాగే పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిహెచ్ఒఒ రాజశేఖర్, హెల్త్ సూపర్‌వైజర్ శాంతకుమారి, ఎఎన్ఎం పార్వతి, ఎంఎల్‌ఎచ్‌పి భువనేశ్వరి, హెల్త్ అసిస్టెంట్లు శివ, గురునాథ్, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

సాఫ్ట్‌బాల్ విజేత బుక్కరాయసముద్రం జట్టు

ప్రజాశక్తి-బుక్కరాయసముద్రం

సాఫ్ట్‌బాల్ విజేత బుక్కరాయసముద్రం జట్టు

ఆర్డీటీ సౌజన్యంతో అనంతపురంలోని అనంత క్రీడాగ్రామంలో నిర్వహించిన సెంట్రల్ జోన్ లెవెల్ సాఫ్ట్‌బాల్ రూరల్ లీగ్ ఛాంపియన్‌షిప్-2024 పోటీల విజేతగా బుక్కరాయసముద్రం జట్టు నిలిచింది. పోటీలకు జిల్లాలోని నాలుగు జోన్ల నుంచి 8టీంలు తలపడ్డాయి. ఈ పోటీల్లో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన బుక్కరాయసముద్రం క్లబ్ జట్టు ఫైనల్ మ్యాచ్‌లో కనగానపల్లి జట్టుపై 2-0 పరుగుల తేడాతో విజయం సాధించి విజేతగా నిలిచింది. ఈ సందర్భంగా ఆర్డీటీ గ్రాస్ రూట్ లెవెల్ కోఆర్డినేటర్ వంశీకృష్ణ విజేత జట్టుకు కప్‌ను అందజేశారు. పీడీ గోపాల్‌రెడ్డి, సింహాద్రి, కెప్టెన్ రాజుకు మొమెంటోను అందించారు. విజేత జట్టును ప్రధానోపాధ్యాయులు వసుంధర ప్రత్యేకంగా అభినందించారు.

నిబంధనల ఉల్లంఘనపై కేసులు

ప్రజాశక్తి-అనంతపురం క్రైం

ఎస్పీ పి.జగదీష్ ఆదేశాల మేరకు పోలీసులు రోడ్డు భద్రతా నిబంధన ఉల్లంఘనలపై ప్రత్యేక దృష్టి సారించారు. ఇందులో భాగంగా జిల్లావ్యాప్తంగా పోలీసు అధికారులు, సిబ్బంది వాహనాల తనిఖీలు చేపట్టారు. ఈ సందర్భంగా 24 గంటల్లో ఉల్లంఘనలపై 901 ఎం.వి కేసుల నమోదు చేసి రూ. 2,31,150 ఫైన్లు వేశారు. ఓపెన్ డ్రింకింగ్ కేసులు 60, డ్రంకన్ డ్రైవ్ కేసులు 22, ఏటిఎంల భద్రతలో భాగంగా 173 ఏటిఎం సెంటర్స్ ను తనిఖీ చేశారు. అదేవిధంగా రాయదుర్గం, శింగనమల పోలీసులు 13 మంది పేకాటరాయుళ్లను అరెస్టు చేసి రూ. 27,930 నగదు స్వాధీనం చేసుకున్నారు. జిల్లాలో ఎక్కడైనా రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంటే వెంటనే డయల్ - 100, 112, సంబంధిత పోలీసులకు సమాచారం ఇవ్వాలని కోరారు.

బిటిపి కాలువ పూడికతీత పనుల పరిశీలన

బిటిపి పనులను పరిశీలిస్తున్న డిఇ దామోదర్

ప్రజాశక్తి-బ్రహ్మసముద్రం

మండల పరిధిలోని భైరవాణితిప్ప కుడి కాలువ పూడికతీత పనులను ఇరిగేషన్ డిఇ దామోదర్, జెఇ అనిల్ శుక్రవారం పరిశీలించారు. ఇందులో భాగంగా బాయలదొడ్డి గ్రామ సమీపంలో పిల్ల కాలువ దగ్గర వర్షం నీరు కాలువలో చేరుతోందని చేపట్టిన డి సేల్డింగ్ పనులను పరిశీలించి ఈనెలాఖరులోపు పనులు పూర్తి చేయాలని గుత్తేదారుడు సుభాన్‌కు సూచించారు. ఇప్పటి వరకూ బిటిపి కుడికాలువ పనులు 70 శాతం పూర్తయ్యాయని, త్వరలోనే మిగిలిన పనులు పూర్తి చేయిస్తామన్నారు. ఈనెల 14న ఆయకట్టు సంఘం ఎన్నికలు జరుగుతున్న నేపథ్యం దృష్ట్యా ఎన్నికల అనంతరం నీరు అందించే ప్రక్రియ పూర్తి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ డీలర్ యూహెచ్ తిప్పేస్వామి, జెసిబి ఎర్రిస్వామి, రామ్మూర్తి, ధనుంజయ, మారుతి, తదితరులు పాల్గొన్నారు.

గిరిజన కో-ఆపరేటివ్ కార్పొరేషన్ డైరెక్టర్‌కు సన్మానం

పామిడి : రాష్ట్ర గిరిజన కో-ఆపరేటివ్ కార్పొరేషన్ డైరెక్టర్‌గా ఎన్నికైన పాళ్యం తండా గ్రామానికి చెందిన రమేష్‌నాయక్‌ను శుక్రవారం మండల కేంద్రంలోని ఎంపిడిఒ కార్యాలయంలో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గిరిజన సంక్షేమ శాఖ అధికారి రామాంజనేయులు, పామిడి ఇఒఆర్‌డి కృష్ణకుమార్, సూపరింటెండెంట్ హరనాథ్, ఫీల్డ్ అసిస్టెంట్లు, తదితరులు పాల్గొన్నారు.


రమేష్‌నాయక్‌ను సన్మానిస్తున్న అధికారులు

అధికారుల ఏకపక్ష నిర్ణయం సరికాదు : ఎంపిపి

ప్రజాశక్తి-ఆత్మకూరు

ఎంపిపి హేమలత

కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక అధికారులు ఏకపక్ష నిర్ణయాలు తీసుకోవడం సరికాదని ఎంపిపి సుబ్బర హేమలత శుక్రవారం ఒక ప్రకటనలో ఆవేదన వ్యక్తం చేశారు. మండలంలో జరిగే అభివృద్ధి కార్యక్రమాలకు ప్రజాస్వామ్య బద్ధంగా ఎన్నికైన ప్రజాప్రతినిధులను ఆహ్వానించడం లేదన్నారు. శుక్రవారం నిర్వహినంచిన రెవెన్యూ సదస్సుకు ఉదయం 10.30 గంటలకు ఫోన్ చేసి కార్యక్రమానికి 'సమావేశానికి రండి' అని పిలవడం ఏంటని ప్రశ్నించారు. అది కూడా ఉదయం 9.30కు సదస్సు ప్రారంభమైతే 10.30 గంటలకు ఫోన్ చేసి పిలవడం హాస్యాస్పదంగా ఉందన్నారు. అలాగే గత గురువారం మండలంలోని గొరిదిండ్ల, తోపుదుర్తి గ్రామాల్లో నూతన విద్యుత్ సబ్‌స్టేషన్ నిర్మాణ భూమిపూజ, బిటి.రోడ్డు భూమిపూజకు సైతం సర్పంచులు, ఎంపిటిసిలకు ఆహ్వానం లేదన్నారు. అధికారులు అధికార పార్టీ నాయకులతో కలిసి కార్యక్రమాలు నిర్వహించడం ఏంటని నిలదీశారు. ప్రజలు తమపై నమ్మకంతో ఓట్లు వేసి గెలిపిస్తే అధికారుల తీరు ఏకపక్షంగా వ్యవహరించడం మంచిది కాదన్నారు. ఆయా విషయాలను జిల్లా ఉన్నతాధికారులు దృష్టికి తీసుకెళ్తానన్నారు.

పంచాయతీ కార్యదర్శులు సమయపాలన పాటించాలి

డిపిఒ నాగరాజనాయుడు

ప్రజాశక్తి-శింగనమల

మండలవ్యాప్తంగా సచివాలయ సిబ్బంది సమయపాలన పాటించాలని డిపిఒ నాగరాజనాయుడు సూచించారు. శుక్రవారం మండల కేంద్రంలోని గ్రామ సచివాలయాన్ని డిపిఒ అకస్మాత్తుగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల వ్యాప్తంగా అన్ని గ్రామ సచివాలయాల్లో విధులు నిర్వహిస్తున్న పంచాయతీ కార్యదర్శులు వందశాతం బయోమెట్రిక్ వేయాలన్నారు. పంచాయతీ అధికారులు బయోమెట్రిక్ వేస్తేనే ఆయా శాఖల అధికారులు పని చేయడానికి వీలవుతుందన్నారు. అలాగే మండల వ్యాప్తంగా హెచ్2హెచ్ ఎంపి సిటీ సర్వేలో ప్రతిఒక్కరూ సమస్య లేకుండా సర్వే నిర్వహించాలన్నారు. ప్రజలకు ఇబ్బంది కలగకుండా ప్రజా సమస్యలు పరిష్కరించాలన్నారు. అనంతరం వర్మీకంపోస్ట్ షెడ్లను పరిశీలించారు. అలాగే ఖాళీ ప్రదేశాల్లో మొక్కలు నాటించాలన్నారు. షెడ్డులో ఉన్న జగనన్న నేమ్‌బోర్డును వెంటనే తొలగించాలన్నారు. ఈ కార్యక్రమంలో టి.నాగభూషణ్‌రెడ్డి, నవీన్‌కుమార్, రమేష్‌నాయక్, గోపీరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

వర్మీకంపోస్టు షెడ్‌ను పరిశీలిస్తున్న డిపిఒ నాగరాజనాయుడు

బీమాపై రైతులకు అవగాహన

పంట నమోదును పరిశీలిస్తున్న ఉమామహేశ్వరమ్మ

ప్రజాశక్తి-పుట్లూరు

మండల పరిధిలోని శనగలగూడూరు గ్రామంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారిణి ఉమామహేశ్వరమ్మ ఆధ్వర్యంలో ప్రధానమంత్రి ఫసల్‌బీమా యోజన పథకంపై శుక్రవారం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రబీలో పంటలు సాగు చేసిన రైతులు బీమా ప్రీమియాన్ని చెల్లించుకోవాలన్నారు. ఈనెల 15వతేదీలోపు ఫ్యూచర్ జనరాలి ఇండియా ఇన్సూరెన్స్ కంపెనీ లిమిటెడ్ పేరుతో బీమా ప్రీమియం చెల్లించుకోవాలని సూచించారు. అనంతరం గ్రామంలో రబీలో సాగు చేస్తున్న పంట నమోదును పరిశీలించారు. ఇందులో భాగంగా పప్పుశనగ పంటను పరిశీలించి శనగకు పచ్చ పురుగును ఆశించడం గమనించి సస్యరక్షణ చర్యలు చేపట్టాలని రైతులకు సూచించారు. అలాగే త్వరగా పంట నమోదు చేయాలని రైతు సేవా కేంద్రం సిబ్బందిని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఫ్యూచర్ జనరాలి ఇండియా ఇన్సూరెన్స్ కంపెనీ లిమిటెడ్ మేనేజర్ మూర్తి, మండల వ్యవసాయ అధికారిణి కాత్యాయిని, ఎఐసి మండల కో ఆర్డినేటర్ బాలప్రసాద్, ఎఇఒ హరి, విహెచ్ఎ రామలక్ష్మి, విఎఎ భార్గవి, రైతులు పాల్గొన్నారు

సస్యరక్షణ చర్యలతో అధిక దిగుబడులు

ప్రజాశక్తి-బ్రహ్మసముద్రం

మామిడి పంటలో చేపట్టనున్న సస్యరక్షణ చర్యలపై ఉద్యానవన శాస్త్రవేత్త యుగంధర్ అవగాహన కల్పించారు. శుక్రవారం మండల పరిధిలోని సూగేపల్లి గ్రామంలో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డిసెంబర్ మాసంలో మామిడి పంటలో పువ్వు మొగ్గలు ఏర్పడుతాయన్నారు. కావున పూత మొగ్గ రావడానికి 0.52.34 మందును మూడు గ్రాములు, సూపర్ కాన్ఫిడర్ 0.5 ఎంఎల్, ఆగ్రోమిన్ మాక్స్ 3గ్రాములు, భావిష్టిన్ 1గ్రామల చొప్పున లీటర్ నీటిలో కలిపి పిచికారీ చేయాలన్నారు. మందులు పిచికారి చేసిన పూతలు రాకపోతే డిసెంబర్ 15 తర్వాత డబుల్ వన్ ఎంఎల్, విపుల్ 3ఎంఎల్ కలిపి పిచికారి చేసుకోవాలన్నారు. కళ్యాణదుర్గం ఉద్యాన అధికారి కృష్ణతేజ మాట్లాడుతూ ఉద్యానవన శాఖ అమలు చేసే పథకాల్లో ప్రస్తుతం ఎస్సీ, ఎస్టీలకు సంబంధించిన లక్ష్యాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచి మల్లెల వనిత మల్లికార్జున, ఆర్ఎస్‌కె సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

బాల్యవివాహాలపై అవగాహన

ప్రజాశక్తి-ఉరవకొండ

ర్యాలీ నిర్వహిస్తున్న వైద్యసిబ్బంది

పిసిపిఎన్‌డిటి చట్టంతోపాటు బాల్యవివాహాలపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని వైద్యాధికారిణి పావని,హెల్త్ ఎడ్యుకేటర్ షఫీ సూచించారు. శుక్రవారం మండల పరిధిలోని రాకెట్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో అమిద్యాలలో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గర్భస్థ లింగ నిర్ధారణ పరీక్షలు నిర్వహించి ఆడ శిశువు అని నిర్ధారించుకుని భ్రూణహత్యలకు పాల్పడితే ఇది చట్టరీత్యా నేరమన్నారు. ఇందుకు జరిమానా, జైలు శిక్ష పడుతుందని హెచ్చరించారు. కాగా బాల్య వివాహాలు చేయరాదన్నారు. ఎందుకంటే చిన్న వయసులోనే గర్భధారణ జరిగితే ఆరోగ్యం క్షీణిస్తోందని వివరించారు. ఈ కార్యక్రమంలో ఎంపిహెచ్ఎస్ స్వర్ణలత, భవాని, హెల్త్ అసిస్టెంట్ ముకుందర్, ఏఎన్ఎం చాముండేశ్వరి, అంగన్వాడీ టీచర్ నాగవేణి, ఆశాలు పాల్గొన్నారు.

ఆటోలో ఎక్కువమందిని తరలిస్తే చర్యలు : సిఐ

ప్రజాశక్తి-శింగనమల

ప్రయాణికులతో మాట్లాడుతున్న సిఐ కౌలుట్లయ్య

ఆటోల్లో అధిక మంది ప్రయాణికులను తరలిస్తే కఠిన చర్యలు తప్పవని సిఐ కౌలుట్లయ్య హెచ్చరించారు. శుక్రవారం మండల పరిధిలోని నాయనపల్లి క్రాసింగ్ వద్ద వాహనాల తనిఖీ చేపట్టారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ ఎక్కువమంది ప్రయాణికులను ఎక్కించుకోవడం ద్వారా ఆటోలు ఎక్కువగా ప్రమాదాలకు గురవుతున్నాయన్నారు. ముఖ్యంగా అనంతపురం నుంచి తాడిపత్రి హైవే రహదారిపై ప్రతీ ఆటోను క్షుణ్ణంగా తనిఖీ చేస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆటోల్లో ఎక్కువ మంది వస్తే వారిని కిందికి దించి వేరే వాహనాల్లో పంపారు. అలాగే ఫోన్‌లో మాట్లాడుతూ డ్రైవింగ్ చేయరాదని, లైసెన్స్ పొంది ఉండాలని, వాహనాలకు సంబంధించిన రికార్డులను దగ్గరే ఉంచుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ శరత్‌చంద్ర, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

ఘనంగా లక్ష్మీనరసింహస్వామి విగ్రహ ప్రతిష్ఠాపన

ప్రజాశక్తి-నార్పల

మండల కేంద్రంలోని ఆలయంలో లక్ష్మీనరసింహ స్వామి విగ్రహ ప్రతిష్టాపన అంగరంగ వైభవంగా సాగింది. ముందుగా స్వామివారి మూలవిరాట్‌కు ప్రాణప్రతిష్ఠ, కళ్యాణ మహోత్సవం, పుష్పాభిషేకం, ప్రత్యేక పూజలు చేశారు. అధిక సంఖ్యలో పాల్గొని స్వామిని దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ, మాజీ ఎంపిపి ఆకుల అరుణ, మాజీ ఎంపిటిసి ఆకుల ఆంజనేయులు, టిడిపి నాయకులు ఆకుల విజయకుమార్ (బాబు), ప్రతాప్ చౌదరి, ఆలయ అర్చకులు బ్రహ్మేంద్రస్వామి, తదితరులు పాల్గొన్నారు.

పత్తి చంద్రశేఖర్‌కు మాతృవియోగం

ప్రజాశక్తి-అనంతపురం కలెక్టరేట్

సరోజమ్మ

జనసేన పార్టీ ఉమ్మడి అనంతపురం జిల్లా ప్రధాన కార్యదర్శి, పుట్టపర్తి నియోజకవర్గ సమన్వయకర్త పత్తి చంద్రశేఖర్‌కు మాతృవియోగం కలిగింది. చంద్రశేఖర్ తల్లి పత్తి సరోజమ్మ శుక్రవారం అనారోగ్యంతో మృతిచెందారు. నెలరోజుల క్రితమే తండ్రి పత్తి చలపతి, ఇప్పుడు తల్లి మృతి చెందడంతో చంద్రశేఖర్ తీవ్ర దిగ్రాంతికి గురయ్యారు. సరోజమ్మ మృతిపై జనసేన పార్టీ రాష్ట్ర, ఉమ్మడి జిల్లా నేతలతోపాటు ఎమ్మెల్యే పల్లె సింధూరరెడ్డి, మాజీమంత్రి పల్లె రఘునాథ్‌రెడ్డి సంతాపం తెలిపారు. అంత్యక్రియలు ఆదివారం గుత్తి రోడ్డులోని హరిశ్చంద్ర ఘాట్‌లో నిర్వహించనున్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు.

రెవెన్యూ సదస్సు వాయిదా

పుట్లూరు : మండలంలో శనివారం సూరేపల్లి గ్రామంలో నిర్వహించనున్న రెవెన్యూ సదస్సు వాయిదా వేసినట్లు తహశీల్దార్ శేషారెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లావ్యాప్తంగా శనివారం తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశం ఉన్నందున కలెక్టర్ ఆదేశాల మేరకు వాయిదా వేసినట్లు తెలిపారు. సూరేపల్లిలో తదుపరి రెవెన్యూ సదస్సు వచ్చేనెల 8వతేదీన నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ విషయాన్ని ప్రజలు, రైతులు గమనించాలని కోరారు.

జోరుగా టిడిపి సభ్యత్వ నమోదు

ప్రజాశక్తి-అనంతపురం రూరల్

అనంతపురం రూరల్‌లో టిడిపి సభ్యత్వ నమోదు ఊపందుకుంది. ఇందులో భాగంగా ఎమ్మెల్యే దగ్గుపాటి ఆధ్వర్యంలో తెలుగు మహిళ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తుల్జాపూర్ స్వప్న, 2వ డివిజన్ నాయకుడు నిట్టూరి శివాజీ, అనంతపురం రూరల్ పంచాయతీకి నాయకుడు వెంకటసుబ్బన్న కలిసి ఒక్కొక్కరు రూ.లక్ష చెల్లించి శాశ్వత సభ్యత్వ నమోదు తీసుకున్నారు. అలాగే రెండవ డివిజన్‌లో సభ్యత్వాల నమోదు కోసం నిట్టూరి శివాజీ రూ.50వేలు అందజేశారు.

పామిడి : మండలంలోని ఖాదర్‌పేట గ్రామంలో ఎమ్మెల్యే గుమ్మనూరు జయరామ్, మండల ఇన్‌ఛార్జి గుమ్మనూరు ఈశ్వర్ ఆదేశాల మేరకు ముమ్మరంగా టిడిపి సభ్యత్వ నమోదు సాగుతోంది. ఇందులో భాగంగా ఫీల్డ్ అసిస్టెంట్ పవన్‌కళ్యాణ్ తన సొంత నిధులతో 70మందితో టిడిపి సభ్యత్వాలు చేయించారు. ఈ కార్యక్రమంలో సుధాకర్, కిరణ్, నాగేంద్ర, తెలుగుదేశం సోషల్ మీడియా శివ, తదితరులు పాల్గొన్నారు.

15లోగా బీమా ప్రీమియం చెల్లించండి

ప్రజాశక్తి-శింగనమల

మండల వ్యాప్తంగా పంటలు సాగు చేసిన రైతులు ఈనెల15వ తేదీలోగా బీమా ప్రీమియం చెల్లించి పంటల బీమా చేసుకోవాలని మండల వ్యవసాయ శాఖ అధికారి అన్వేష్‌కుమార్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. మండలవ్యాప్తంగా పప్పుశనగ సాగు చేసిన రైతులు ఎకరాకు రూ.450 చొప్పున ప్రీమియం చెల్లించాలన్నారు. పూర్తి వివరాల కోసం రైతు సేవా కేంద్ర సిబ్బందిని సంప్రదించాలని కోరారు.

గుండెపోటుతో లైబ్రేరియన్ మృతి

కళ్యాణదుర్గం రూరల్ : పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో లైబ్రరీయన్‌గా విధులు నిర్వహిస్తున్న ఓబులేసు గుండెపోటుతో మృతిచెందాడు. దీంతో కుటుంబ సభ్యులు విషాదంలో మునిగిపోయారు. కళాశాల ప్రిన్సిపాల్, సిబ్బంది, విద్యార్థులు దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.

నేడు తల్లిదండ్రుల సమావేశం

యల్లనూరు : ప్రభుత్వ విద్యాశాఖ ఉత్తర్వుల మేరకు శనివారం మండలంలోని వివిధ పాఠశాలల్లో తల్లిదండ్రుల సమావేశం నిర్వహించనున్నట్లు మండల విద్యాశాఖ అధికారి పరమేశ్వరరెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. కావున సమావేశాలకు విద్యార్థుల తల్లిదండ్రులు తప్పకుండా హాజరుకావాలని కోరారు.

పామిడి : స్థానిక టిసి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో శనివారం మెగా తల్లిదండ్రుల సమావేశం నిర్వహించనున్నట్లు ప్రధానోపాధ్యాయులు రామ్‌కుమార్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. కావున విద్యార్థుల తల్లిదండ్రులు, జర్నలిస్టులు, మేధావులు, తదితరులు హాజరై విజయవంతం చేయాలని కోరారు.

మృతుని కుటుంబానికి ఆర్థికసాయం

ప్రజాశక్తి-గుత్తి

పట్టణంలోని బిసి కాలనీలో ఇటీవల అనారోగ్యంతో మృతిచెందిన టిడిపి నాయకుడు ఎర్రిస్వామి కుటుంబానికి ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం సోదరుడు గుమ్మనూరు నారాయణ ఆర్థికసాయం చేశారు. శుక్రవారం ఎర్రిస్వామి ఇంటికి గుమ్మనూరు నారాయణ వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఎర్రిస్వామి భార్య సుగుణమ్మకు రూ.15 వేలు ఆర్థికసాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి పట్టణ అధ్యక్షులు ఎంకె.చౌదరి, నాయకురాలు కళ్యాణి, తదితరులు పాల్గొన్నారు.

'ఎంఎస్ఎంఇ కస్టమర్ ఔట్‌రీచ్ ప్రోగ్రామ్'

ప్రజాశక్తి-అనంతపురం

కార్యక్రమంలో పాల్గొన్న అధికారులు

నగరంలోని కెనరా బ్యాంకు ప్రాంతీయ కార్యాలయంలో శుక్రవారం మెగా ఎంఎస్ఎంఇ కస్టమర్ ఔట్‌రీచ్ ప్రోగ్రాం నిర్వహించారు. ఈ సందర్భంగా బ్యాంకు అసిస్టెంట్ జనరల్ మేనేజర్ ఎం.లారెన్స్ బ్యాంకుల విజయవంతమైన ప్రయాణం, సమాజానికి ఎంఎస్ఎంఇ వ్యాపారంలో బ్యాంకుల చేరువను వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిశ్రమల కార్పొరేషన్ జనరల్ మేనేజర్ శ్రీధర్, డిఐసి అసిస్టెంట్ డైరెక్టర్ రాజశేఖరరెడ్డి, పార్థసారథి, హ్యాండ్‌లూమ్స్, టెక్స్‌టైల్స్ డెవలప్‌మెంట్ ఆఫీసర్ బసవరాజ్, అడ్వాన్స్ డివిజనల్ మేనేజర్ షేక్ మహబూబ్, అనంతపురం ఎంఎస్ఎంఇ సులభ్ హెడ్ కార్తీక్ ప్రకాష్, పాల్గొన్నారు.

రేషన్ దుకాణాల తనిఖీ

ప్రజాశక్తి-అనంతపురం

జిల్లా విజిలెన్స్ ఎస్పీ వైబిపి టిఎ ప్రసాద్ ఆదేశాల మేరకు అనంతపురంలోని సోమనాథ్ నగర్‌లోని ఎఫ్‌సి షాపులను విజిలెన్స్ అధికారులు శుక్రవారం ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించారు. ఇందులో భాగంగా అత్యధికంగా వ్యత్యాసాలు గుర్తించిన అధికారులు చట్టపరమైన చర్యలకు నోటీసులు అందజేశారు. ఈ తనిఖీల్లో సీఐ శ్రీనివాసులు, ఎఒ వాసుప్రకాష్, ఇంతియాజ్ అహ్మద్, అనంతపురం సిబ్బంది పాల్గొన్నారు.

నేరాలు ఘోరాలు

విద్యుదాఘాతంతో మహిళ మృతి

మృతిచెందిన వరలక్ష్మి

తాడపత్రి రూరల్ : విద్యుదాఘాతంతో మహిళ మృతిచెందిన ఘటన మండల పరిధిలోని అయ్యవారిపల్లి గ్రామంలో శుక్రవారం తెల్లవారుజామున చోటు చేసుకుంది. కుటుంబ సభ్యుల వివరాల మేరకు.. అయ్యవారిపల్లి గ్రామానికి చెందిన డీలర్ ఓబులేసు భార్య వరలక్ష్మి (50) శుక్రవారం తెల్లవారుజామున వంట చేసేందుకు ఎలక్ట్రిక్ రైస్‌కుక్కర్‌లో అన్నం ఉడికించేందుకు ఏర్పాటు చేసింది. అయితే మూత సరిగా లేదని సరిచేస్తున్న క్రమంలో షాక్‌కు గురైంది. దీంతో అస్వస్థతకు గురైన వరలక్ష్మిని గమనించిన కుటుంబ సభ్యులు చికిత్స నిమిత్తం తాడిపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యలో మృతి చెందినట్లు తెలిపారు. పోస్టుమార్టం నిమిత్తం వరలక్ష్మి మృతదేహాన్ని స్థానిక ఏరియా ఆసుపత్రికి తరలించారు. మృతురాలికి కూతురు, కుమారుడు ఉన్నారు. సమాచారం తెలుసుకున్న రూరల్ పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు.

వ్యక్తి ఆత్మహత్య

తాడిపత్రి రూరల్ : రైలు కిందపడి వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న ఘటన రూరల్ పరిధిలోని రైల్వేస్టేషన్ సమీపంలో శుక్రవారం తెల్లవారుజామున చోటుచేసుకుంది. రైల్వే పోలీసులు తెలిపిన వివరాల మేరకు.. తాడిపత్రి రైల్వే స్టేషన్ పరిధిలోని కోమలి-జూటూరు మధ్య రైల్వేట్రాక్‌పై గుంతకల్లుకు చెందిన షేక్ బాషా (45) పుదుచ్చేరి నుంచి కాచిగూడకు వెళ్లే ఎక్స్‌ప్రెస్ రైలు కింద పడి ఆత్మహత్య చేసుకున్నట్లు తాడిపత్రి రైల్వే ఎస్ఐ నాగప్ప తెలిపారు. మృతికి కారణాలు తెలియాల్సి ఉంది. ఈ ఘటనపై రైల్వే పోలీసులు దర్యాప్తు చేపట్టినట్లు తెలిపారు.

అంబేద్కర్ ఆశయాలు ఆదర్శనీయం

అంబేద్కర్ నివాళులర్పిస్తున్న జెఎన్‌టియు ఇన్‌ఛార్జి విసి హెచ్.సుదర్శనరావు

ప్రజాశక్తి-అనంతపురం

భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్.అబేద్కకర్ ఆశయాలు ఆదర్శనీయమని జెఎన్‌టియు ఇన్‌ఛార్జి ఉపకులపతి హెచ్.సుదర్శనరావు అన్నారు. అంబేద్కర్ వర్ధంతిని పురస్కరించుకుని శుక్రవారం జెఎన్‌టియులోని పరిపాలన భవనంలో చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిఆర్.అంబేద్కర్ జీవితం ప్రతి ఒక్కరికీ ఆదర్శమన్నారు. ఎందుకంటే భారత రాజ్యాంగ శిల్పిగా, ప్రజాస్వామ్య పరిరక్షకునిగా, సంఘసంస్కర్తగా, మహామేథావిగా ఆయన దేశానికి చేసిన సేవలు మరువలేనివన్నారు. ఈ కార్యక్రమంలో ఓఎస్‌డి విసి ఎన్.దేవన్న, రిజిస్ట్రార్ ఎస్.కృష్ణయ్య, యూనివర్సిటీ డైరెక్టర్లు భానుమూర్తి, సత్యనారాయణ, నాగప్రసాద్ నాయుడు, సురేష్‌బాబు, ఈశ్వర్‌రెడ్డి, పద్మసువర్ణ, వైశాలి ఘోర్పడే, శివకుమార్, కళాశాల ప్రిన్సిపాల్ పి.చెన్నారెడ్డి, వైస్‌ప్రిన్సిపాల్ వసుంధర, కిరణ్మయి, శంకర్ శేఖర్‌రాజు, ఎం.అంకారావు, శ్రీధర్, పిఆర్‌ఒ ఓంప్రకాష్, తదితరులు పాల్గొన్నారు.

అనంతపురం కార్పొరేషన్ : రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఆశయాలు ఆదర్శనీయమని మేయర్ మహమ్మద్ వసీం కొనియాడారు. నగరపాలక సంస్థ కార్యాలయంలో చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్లు వాసంతి, విజయ భాస్కర్‌రెడ్డి, కమిషనర్ నాగరాజు, కార్పొరేటర్లు కమల్‌భూషణ్, సైఫుల్లా, శ్రీనివాసులు, అనిల్‌కుమార్‌రెడ్డి, అభూసాలేహా, బాలాంజీనేయులు, అధికారులు పాల్గొన్నారు.

రాయదుర్గం : భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చూపిన మార్గంలో పయనిస్తూ ఆయన ఆశయ సాధనకు కృషి చేద్దామని విప్ కాలవ శ్రీనివాసులు పిలుపునిచ్చారు. శుక్రవారం పట్టణంలోని టిడిపి కార్యాలయంలో అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు నాగరాజు, చిన్నికృష్ణ, ఆనంద్, తదితరులు పాల్గొన్నారు.

అలాగే పట్టణంలోని వైసిపి సమన్వయకర్త మెట్టు గోవిందరెడ్డి నివాసంలో చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో రాయదుర్గం పురపాలక సంఘం అధ్యక్షులు పొరాళు శిల్ప, మున్సిపల్ వార్డు సభ్యులు శారద, శ్రీలక్ష్మి, గోవిందరాజులు, శ్రీనివాసరెడ్డి, కో ఆప్షన్ సభ్యులు నజీర్, వైసిపి నాయకులు శివ, రామాంజనేయులు, శ్రీరామరెడ్డి, ఇస్మాయిల్, తదితరులు పాల్గొన్నారు.

గుంతకల్లు : స్థానిక మున్సిపల్ కార్యాలయం సమీపంలో ఉన్న విగ్రహానికి సిపిఎం నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు బి.శ్రీనివాసులు మాట్లాడుతూ బిఆర్ అంబేద్కర్ రాసిన రాజ్యాంగాన్ని బిజెపి ప్రభుత్వం మూడోసారి అధికారంలోకి వచ్చిన తర్వాత మనుధర్మ శాస్త్రంగా అమలు చేయాలని కుట్రలు చేస్తోందన్నారు. దీన్ని ప్రజాస్వామ్య దేశంలోని అందరూ వ్యతిరేకించాలని అన్నారు.జెమిలి ఎన్నికలు భారతదేశం మొత్తంగా అమలు చేయాలని గట్టి ప్రయత్నం నరేంద్ర మోడీ చేస్తున్నారన్నారు. జమిలి ఎన్నికలు వస్తే ప్రజాస్వామ్యం ఖూనీ అవుతుందన్నారు. బిజెపి మతోన్మాదాన్ని రెచ్చగొట్టి కులాల మధ్యన చిచ్చు పెడుతోందన్నారు. ఈ విధానాలను ప్రతి ఒక్కరూ వ్యతిరేకించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ పట్టణ కార్యదర్శి మారుతి

గుంతకల్లులో నివాళులర్పిస్తున్న సిపిఎం నాయకులు

ప్రసాద్, పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు జగ్గలి రమేష్, కసాపురం రమేష్,సాకే నాగరాజు,సురేంద్ర, నరసయ్య,ఓబులేసు,అబ్దుల్లా,జగదీష్, షాషా, రంగనాయకులు తదితరులు పాల్గొన్నారు.

బుక్కరాయసముద్రం : మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహానికి ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అంబేద్కర్ ఆశయాలను కొనసాగిస్తూ, ప్రజాస్వామ్య వ్యవస్థను కాపాడుతూ, ప్రజలు కోరిన పాలనను అందించడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ రామలింగారెడ్డి, పసపుల శ్రీరామిరెడ్డి, ఎంపిపి దాసరి సునీత, కూటమి పార్టీల నాయకులు అశోక్‌కుమార్, కేశన్న, ఓబుళపతి, బుల్లే నారాయణస్వామి, పొడరాళ్ల రవీంద్ర, పసలూరు రామకృష్ణారెడ్డి, దళిత నాయకులు చిన్న ఆంజనేయులు, గిరిజన నాయకులు రేకులకుంట రామకృష్ణ, కొత్తపల్లి గంపన్న, తహశీల్దార్ పుణ్యవతి, ఎంపిడిఒ సొలమన్‌రాజ్, ఇఒఆర్‌డి సదాశివ, ఎఒ శ్యాంసుందర్‌రెడ్డి, హౌసింగ్ ఎఇ రామమూర్తి, పీఎం నారాయణస్వామి, తదితరులు పాల్గొన్నారు.

అనంతపురం కలెక్టరేట్ : వివక్ష, అంటరానితనం, అసమానతలు రూపుమాపి సమ సమాజ స్థాపనకు కృషి చేసి గొప్ప దార్శనికుడు బాబా సాహెబ్ అంబేద్కర్ అని జిల్లా జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ్‌శర్మ కొనియాడారు. శుక్రవారం ఎస్సీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జిల్లా పరిషత్ ఎదుట ఉన్న అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సోషల్ వెల్ఫేర్ డీడీ సూర్యప్రతాప్‌రెడ్డి, సూపరింటెండెంట్ వెంకటలక్ష్మి, ప్రజా సంఘాల నేతలు పాల్గొన్నారు.

అలాగే ఎమ్మెల్యేలు దగ్గుపాటి వెంకట ప్రసాద్, ఎంఎస్.రాజు, టిడిపి అనంతపురం జిల్లా అధ్యక్షుల వెంకటశివుడు యాదవ్ పూలమాలలు వేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు మదమంచి స్వరూప, విశాలాక్షి, బిసిఆర్.దాస్, ఆదినారాయణ, బుగ్గయ్యచౌదరి, గంగారాం, కూచిహరి, సాకే లక్ష్మీనరసింహా, కృష్ణకుమార్ తదితరులు పాల్గొన్నారు.

సిపిఎం ఐద్వా ఆధ్వర్యంలో

సిపిఎం, ఐద్వా ఆధ్వర్యంలో మల్లు స్వరాజ్యం కాలనీ, మహదేవనగర్‌లోని ఎంపిపి పాఠశాలలో అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు ప్రకాష్, ఐద్వా నాయకులు కుమారి, సునీత, వీరమ్మ, లక్ష్మిదేవి, శంషాద్, సరోజమ్మ, అక్కమ్మ, కుళ్ళాయమ్మ, రమీజా, హరిప్రియ, ఆదిలక్ష్మి, హాజీవలి, రవి, కృష్ణ, అలీ తదితరులు హాజరయ్యారు.

నార్పల : జనసేన పార్టీ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని పంచాయతీ కార్యాలయంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ రామకృష్ణ, నాయకులు తుపాకుల భాస్కర్, రహంతుల్లా, వినోదం లోకేష్, గంజికుంట సోమనాథ్, సంగా అశోక్, చరణ్‌కుమార్, రామాంజనేయులు, తదితరులు పాల్గొన్నారు.

కుందుర్పి : మండల కేంద్రంలో అంబేద్కర్‌కు నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ సెల్ తాలూకా అధ్యక్షులు ఎన్.తిప్పేస్వామి, మండల కన్వీనర్ సత్య నారాయణ శాస్త్రి, జడ్పిటిసి రాధాస్వామి, సర్పంచి మారుతీశ్వరి రామమూర్తి, మాజీ వాల్మీకి స్టేట్ డైరెక్టర్ పాలాక్షి, ఎంపిటిసి గంగమ్మ హనుమంతరాయుడు, మాజీ జెడ్పిటిసి రాజగోపాల్, జిన్నా పెద్ద ఓబులేశప్ప, లక్ష్మణమూర్తి, వార్డ్ మెంబర్లు మంజునాథ, వైబి హనుమంతరాయుడు, ఎలక్ట్రికల్ నాగేంద్ర, నాగలక్ష్మి, బద్రి, రమేష్, శ్రీనివాసులు, కాపు నాగేంద్ర, మాజీ డీలర్ తిప్పయ్య, స్టూడియో గోపాల్, బాబు తిమ్మయ్య, పాలాక్షి, బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

గుమ్మగట్ట : మండలంలోని అంబేద్కర్ విగ్రహానికి పలువురు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ సెల్ జిల్లా కార్యనిర్వహణ కార్యదర్శి తాళ్లకెర వెంకటేశులు, మండల క్లస్టర్ ఇన్‌ఛార్జి కాలవ సన్నన్న, సర్పంచి విజయలక్ష్మి, సదాశివ, నాయకులు చిన్నకృష్ణ, ఐటిడిపి మండల అధ్యక్షులు రవిచంద్ర, కృతన్న, దళిత నేత ప్రభుదాస్ రామకృష్ణ, లోకేశ్, మంజునాథ్, పీడీ వన్నూరుస్వామి, బిటిపి మూర్తి, పైదొడ్డి రాజు, హీరేహాల్ సిద్ధప్ప, డీలర్ హనుమంతు, తదితరులు పాల్గొన్నారు. అలాగే పోలీస్‌స్టేషన్‌లో ఎస్ఐ ఈశ్వరయ్య ఆధ్వర్యంలో అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.

పెద్దపప్పూరు : మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహానికి మాదిగల రిజర్వేషన్ పోరాట సమితి ఆధ్వర్యంలో పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఎంఆర్‌పిఎస్ నాయకులు టి.ఆదినారాయణ మాదిగ, సిపిఐ మండల కార్యదర్శి చింతా పురుషోత్తం, వాల్మీకి సేవాసంఘం పార్లమెంటు అధ్యక్షుడు బుల్లెట్ లింగమయ్య, ఎంఆర్‌పిఎస్ నేత రామాంజనేయులు, వ్యకాసం

వర్ధంతి కార్యక్రమాల్లో వక్తలు

అంబేద్కర్‌కు నివాళులర్పిస్తున్న సిపిఎం మహిళా నాయకురాళ్లు

నేత నారాయణరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

కళ్యాణదుర్గం రూరల్ : పట్టణంలోని అంబేద్కర్ విగ్రహానికి టిడిపి, ప్రజాసంఘాల ఆధ్వర్యంలో పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు మోరేపల్లి మల్లికార్జున, అమరబిందు, ప్రజాసంఘాల నాయకులు కిషోర్ కుమార్, తదితరులు పాల్గొన్నారు. అలాగే కంబదూరు మండల కేంద్రంలోపాటు అండేపల్లిలో అంబేద్కర్‌కు నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ, ఎస్టీ జెఎసి మండల అధ్యక్షుడు ములకనూరు డాబా రమేష్, హరికుమార్, మైలారప్ప, శివన్న, మార్క్, ఆంజనేయులు, తిప్పేస్వామి, రామలింగ, గాలి గంగన్న, పాతన్న, కేశవ్, తదితరులు పాల్గొన్నారు.

బ్రహ్మసముద్రం : సంతే కొండాపురం గ్రామంలో అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సర్పంచి మల్లెల వనిత, ఉద్యానవన శాఖ అధికారి కృష్ణతేజ, కెవికె శాస్త్రవేత్త యుగంధర్, పంచాయతీ కార్యదర్శి అనిత, క్లస్టర్ ఇన్‌ఛార్జి ఓబులేష్, ఛైర్మన్ సోమశేఖర్, సీనప్ప, నరసింహులు, తిప్పేస్వామి, ఎర్రిస్వామి, హరీష్, తదితరులు పాల్గొన్నారు.

యల్లనూరు : మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహానికి ఎస్సీ, ఎస్టీ ఐక్యవేదిక నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఎంఆర్‌పిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి రామాంజనేయులు, ఎస్సీ, ఎస్టీ ఐక్యవేదిక అధ్యక్షులు ఓబులేసు, అంబేద్కర్ విగ్రహ కమిటీ ప్రహ్లాద, శంకర, తదితరులు పాల్గొన్నారు.

యాడికి : మండల కేంద్రంలోని జడ్పీ హైస్కూల్లో ఎంఆర్‌పిఎస్ నాయకులు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ, ఎస్టీ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్, బండి మహేష్, ఎస్సీ సెల్ మండల కన్వీనర్ పండు శ్రీరాములు, బద్రి టైలర్, తూట్రాళ్లపల్లి బాబు, టైలర్ రామంజి, రామ్మోహన్, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

ఆత్మకూరు : టిడిపి మండల కన్వీనర్ గంతి శ్రీనివాసులు ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ఎస్టీ సెల్ నాయకులు గుజ్జుల వెంకటేష్, బీసీ సెల్ సీనియర్ నాయకులు, బోయ రామాంజనేయులు, బోయ శ్రీరాములు, బోయ రమేష్ తదితర టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

అనంతపురం : శ్రీకృష్ణదేవరాయ విశ్వవిద్యాలయంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఉపకులపతి బి.అనిత, రెక్టార్ జి.వెంకట నాయుడు, రిజిస్ట్రార్ రమేష్‌బాబు, సైన్స్, ఆర్ట్స్ కళాశాలల ప్రిన్సిపాల్ ఎ.కృష్ణకుమారి, పిఆర్‌ఒ కె.రామగోపాల్, తదితరులు పాల్గొన్నారు.

ఉరవకొండ : వజ్రకరూరు తహశీల్దార్ కార్యాలయం ముందు ఉన్న అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఎంఆర్‌పిఎస్ నాయకులు బెంజిమెన్, వజ్రకరూరు సర్పంచు మోనాలీసరాజు, చాబాల సర్పంచి జగదీష్, డిజిహెచ్‌ఎస్‌ఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మీనుగ గోపాల్, ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ మెంబర్ గంజిగుంట రామాంజనేయులు, బంజారాల సీనియర్ నాయకులు సుబ్రమణ్యం నాయక్, పట్టా ఖాజాపీరా, సమాజ సంఘ సేవకులు శాంతివర్ధన్, ఉపాధ్యాయులు కేటీ రంగాప్రసాద్, స్వరూప, తదితరులు పాల్గొన్నారు.

శింగనమల : మండలంలోని లోలూరులో అంబేద్కర్ చిత్రపటానికి



అంబేద్కర్‌కు నివాళులర్పిస్తున్న టిడిపి నాయకులు

పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ బ్రహ్మయ్య, ఎంపిడిఒ నిర్మలకుమారి, పంచాయతీ సెక్రటరీ నరసింహారెడ్డి, దళిత నాయకులు బండారు కుళ్లాయప్ప, టిడిపి నాయకుడు అనంత చౌదరి, కొండయ్య, నారాయణస్వామి, శివ, ఆదిత్య, ఆంజనేయులు, పెద్దన్న, తదితరులు పాల్గొన్నారు.

గుత్తి : గుత్తిలో అంబేద్కర్ వర్ధంతిని నిర్వహించారు. ఎంపిడిఒ కార్యాలయంలో ఎంపిపి జి.విశాలాక్షి, ఎంపిడిఒ డి.ప్రభాకర్, ఇఒఆర్‌డి శివాజీ రెడ్డి, పెన్షనర్ల భవనంలో పెన్షనర్ల సంఘం తాలూకా అదనపు కార్యదర్శి జెన్నే కుల్లాయిబాబు, కార్యదర్శి కె. రామ్మోహన్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అలాగే పట్టణంలోని పత్తికొండ రోడ్డు కూడలిలో ఉన్న విగ్రహానికి వైసీపీ పట్టణ కన్వీనర్ డి.హుస్సేన్ పీరా, ఏపీ ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు అంజన ప్రసాద్, సిపిఐ మండల కార్యదర్శి జి.రామదాసు, బీఎస్పీ నాయకులు గద్దల నాగభూషణం,విజయ్, బండల రామాంజనేయులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. పైమాల వీధిలో ఉన్న విగ్రహానికి కెవిపిఎస్ మండల కార్యదర్శి యు.మల్లికార్జున, మాల మహానాడు నాయకుడు ఓబులేసు, బేల్దారి చంద్ర పూలమాలలు వేసి నివాళులర్పించారు. గుత్తి రైల్వే స్టేషన్ వద్ద ఉన్న అంబేద్కర్ విగ్రహానికి రైల్వే తాత్కాలిక ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు కె.రాజ్‌కుమార్ ఆధ్వర్యంలో పూలమాల వేసి నివాళులర్పించారు.

బెలుగుప్ప : మండల కేంద్రంలోని సన్‌రైజర్స్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో కరస్పాండెంట్ మారెన్న ఆధ్వర్యంలో చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళుర్పించారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్లు నాగభూషణ, తిప్పేస్వామి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

రాయదుర్గం రూరల్ : స్థానిక కెటిఎస్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్‌కు నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ రఘురామ్మూర్తి, అధ్యాపకులు పాల్గొన్నారు.

పామిడి : మండల కేంద్రంలోని ఎద్దులపల్లి సర్కిల్లో ఉన్న విగ్రహానికి ప్రజా, కుల, వివిధ సంఘాల ఆధ్వర్యంలో పూలమాలలు వేసి నివాళులర్పించారు. అలాగే జనసేన ఆధ్వర్యంలో ప్రభుత్వ ఆసుపత్రిలో అన్నదానం చేశారు. ఆయా కార్యక్రమాల్లో పంచాయతీ సెక్రటరీ గోపాల్, బీఎస్పీ నాయకులు వెంకట, ఎదురూరు ఓబులేసు, ఎంఆర్‌పిఎస్ రాయలసీమ అధ్యక్షులు ఎంసీ సుంకన్న, ఎదురూరు మల్లికార్జున, ఎంఆర్‌పిఎస్ రాష్ట్ర కార్యదర్శి సాకే ఓబులేసు, ఎస్సీ ఎస్టీ విజిలెన్స్, మానిటరింగ్ కమిటీ మెంబర్ సాకే గోవిందు, జనసేన నాయకులు కొట్టాల సూర్యనారాయణ, వడ్డే రాము, అంబేద్కర్ యువజన సంఘం జిల్లా అధ్యక్షులు సుధీర్, చెంచుల అశోక్, సుదర్శన్, మీసాల రామచంద్ర, గొర్ల సుంకన్న, నక్కల రామాంజనేయులు, రాజు, షేక్షావలి, వీర ప్రతాప్, నాగరాజు, సిద్దు, నవీన్, ప్రభుత్వాసుపత్రి సిబ్బంది, పంచాయతీ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

అంబేద్కర్‌కు నివాళులర్పిస్తున్న ఐద్వా నాయకురాళ్లు

భూ సమస్యల పరిష్కారానికే సదస్సులు

అనంతపురంలో ప్రజల నుంచి వినతులను స్వీకరిస్తున్న అధికారులు

ప్రజాశక్తి-అనంతపురం రూరల్

అనంతపురం రూరల్ పరిధిలోని గ్రామ పంచాయతీ కార్యాలయంలో, అర్బన్ పరిధిలోని కాటిగానికాలువలో శుక్రవారం వేర్వేరుగా రెవెన్యూ సదస్సులు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ మాట్లాడుతూ ఇప్పుడిప్పుడే గత వైసిపి ప్రభుత్వ బాధితులంతా బయటకు వస్తున్నారన్నారు. భూకబ్జాలు చేసిన వారినీ ఎవరినీ ఉపేక్షించేది లేదన్నారు. అర్బన్ పరిధిలో సర్వేయర్లు, డిప్యూటీ తహశీల్దార్, ఇతర అధికారుల కొరత ఉందని, అంగన్వాడీలు, కమ్యూనిటీ హాల్స్ నిర్మాణాలు చేపట్టాలని, వంకలపై ఆక్రమణలు తొలిగించాలని జాయింట్ కలెక్టర్‌కు విజ్ఞప్తి చేశారు. ఆయా కార్యాక్రమాల్లో జాయింట్ కలెక్టర్ శివ్‌నారాయణ్‌శర్మ, ఆర్‌డిఒ కేశవనాయుడు, అర్బన్ తహశీల్దార్ హరికుమార్, రూరల్ తహశీల్దార్ మోహన్‌కుమార్, ఎంపిడిఒ దివాకర్, డిపిఎం ఆనంద్, రెవెన్యూ ఇన్స్‌పెక్టర్ సందీప్, ప్రజలు పాల్గొన్నారు.

గుంతకల్లు రూరల్: గ్రామాల్లో గొడవలు, కక్షలు లేకుండా భూ సమస్యలను సామరస్యంగా పరిష్కరించేందుకే ప్రభుత్వం రెవెన్యూ సమస్సులను నిర్వహిస్తోందని ఆర్‌డిఒ శ్రీనివాసులు తెలిపారు. శుక్రవారం మండల పరిధిలోని కసాపురం గ్రామంలో ఏర్పాటు చేసిన రెవెన్యూ సదస్సులో ఆయన మాట్లాడుతూ పొలాలకు వెళ్లే రస్తా వివాదాలు, సరిహద్దుల గొడవలు, ఇళ్ల వద్ద స్థలం వివాదాలను తమ దృష్టికి తీసుకొస్తే సామరస్యంగా పరిష్కరిచేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. ఈ సందర్భంగా కసాపురంలో 30 ఫిర్యాదులు, బుగ్గసంగాలలో 24 అర్జీలు వచ్చినట్లు అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ రమాదేవి, ఎంపిడిఒ శ్రీకాంత్‌చౌదరి, వీఆర్వోలు, పంచాయతీ కార్యదర్శులు, మండలస్థాయి అధికారులు పాల్గొన్నారు.

కళ్యాణదుర్గం రూరల్ : మండలంలోని గోళ్ల గ్రామంలో రెవెన్యూ సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన ఆర్‌డిఒ జి.వసంతబాబు ప్రజలు, రైతులకు భూ సమస్యలు ఏమైనా ఉంటే తమ దృష్టికి తీసుకొస్తే పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. అనంతరం ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్, రీసర్వే డిప్యూటీ తహశీల్దార్, మండల రెవెన్యూ ఇన్స్‌పెక్టర్, గ్రామ రెవెన్యూ అధికారి, తదితరులు పాల్గొన్నారు.

కుందుర్పి : మండల పరిధిలోని ఎనుములదొడ్డి గ్రామంలో శుక్రవారం

రెవెన్యూ సదస్సుల్లో నాయకులు, అధికారులు



అనంతపురంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్

రెవెన్యూ సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా 8 అర్జీలు వచ్చాయి. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ శ్రీనివాసులు, జడ్పిటిసి రాధాస్వామి, సర్పంచి మహాదేవమ్మ, వైసిపి నాయకుడు విజయ్‌కుమార్, బొమ్మలింగ, వైసిపి, టిడిపి నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

నార్పల : మండల పరిధిలోని సిద్ధిరాచర్ల గ్రామ పంచాయతీలోని దుర్గం గ్రామంలో శుక్రవారం రెవెన్యూ సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా తహశీల్దార్ అరుణకుమారి మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో దీర్ఘకాలికంగా ఉన్న భూ సమస్యల పరిష్కారం కోసమే రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కావున ప్రజలు సదస్సులను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహశీల్దార్ శ్రీనివాసమూర్తి, ఆర్ఐ జ్యోతిరాణి, విఆర్‌ఒలు, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

పుట్లూరు : మండల పరిధిలోని అలకటివేముల గ్రామంలో నిర్వహించిన రెవెన్యూ సదస్సుకు 23 అర్జీలు వచ్చినట్లు తహశీల్దార్ శేషారెడ్డి తెలిపారు. ఇందులో వీటిలో కొన్నింటిని అక్కడికక్కడే పరిష్కరించగా, మరికొన్ని సమస్యలను త్వరలో పరిష్కరించనున్నట్లు తెలిపారు. ఈకార్యక్రమంలో మండల సర్వేయర్ శాంతి, రెవెన్యూ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

శింగనమల : మండలంలోని భూ సమస్యలను పరిష్కరించేందుకు గ్రామసభలు నిర్వహిస్తున్నట్లు తహశీల్దార్ సాకే బ్రహ్మయ్య తెలిపారు. శుక్రవారం మండల పరిధిలోని లోలూరులో రెవెన్యూ సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజల నుంచి భూ సమస్యలకు సంబంధించిన వినతులను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పంచాయతీ రాజ్ అధికారి మహమ్మద్ జహీర్ అస్లాం, ఎంపిడిఒ నిర్మలాకుమారి, మండల విస్తరణ అధికారిణి వెంకటలక్ష్మి, రీసర్వే డిప్యూటీ తహశీల్దార్ పునీత్‌కుమార్, మండల సర్వేయర్ స్టీఫెన్ వరకుమార్, ఎంపిటిసి మొరార్జీ, నాయకులు చౌదరి, ఓబులేసు నాయుడు, కొండయ్య, మదిరేపల్లి రమణ, నారాయణస్వామి, తదితరులు పాల్గొన్నారు.

ఆత్మకూరు : ఇంటి స్థలం, భూ స్థల వివాదాలను పరిష్కరించేందుకే ప్రభుత్వం రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తోందని టిడిపి మండల కన్వీనర్ బోయ గంతి శ్రీనివాసులు తెలిపారు. శుక్రవారం మండలంలోని బ్రాహ్మణ యాలేరులో రెవెన్యూ సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజల నుంచి వినతులను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో మండల రెవెన్యూ అధికారి లక్ష్మీనాయక్, మండల పరిషత్ అభివృద్ధి అధికారి లక్ష్మీనరసింహస్వామి, డిప్యూటీ తహశీల్దార్ బాలమ్మ,

కళ్యాణదుర్గం సదస్సులో మాట్లాడుతున్న ఆర్‌డిఒ వసంతబాబు

విఆర్‌ఒ వెంకటప్రసాద్, టిడిపి నాయకులు కె.శశాంక్‌చౌదరి, బండి పరుశురామ్, ఈడిగ ఈశ్వరయ్య, పెద్దన్న, తదితరులు పాల్గొన్నారు.

బ్రహ్మసముద్రం : మండల పరిధిలోని గుండిగానిపల్లి గ్రామంలో సర్పంచి సుజాతమ్మ అధ్యక్షతన శుక్రవారం రెవెన్యూ సదస్సు నిర్వహించారు. ఇందులో భాగంగా రైతుల నుంచి 15 వినతులు వచ్చాయి. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ సుమతి, ఎంపిడిఒ నందకిషోర్, ఆర్ఐ నాగిరెడ్డి, మండల స్పెషల్ ఆఫీసర్ సలీంబాసా, టిడిపి నాయకులు కురుగౌడ, నాగిరెడ్డి, కె.మరెన్న, కేశవర్ధన్‌గౌడ్, బజ్జన్నగౌడ, సురేష్, అశోక్, అజ్జన్న, తదితరులు పాల్గొన్నారు.

యల్లనూరు : మండల పరిధిలోని మెడికుర్తి గ్రామంలో ప్రత్యేకాధికారి రఘునాథ్‌రెడ్డి, గ్రామ సర్పంచి ప్రభాకర్‌రెడ్డి ఆధ్వర్యంలో రెవెన్యూ సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజల నుంచి 9 అర్జీలు వచ్చాయి. కాగా సదస్సుకు ఫారెస్టు, దేవాదాయ శాఖల అధికారులు గైర్హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ రాజా, ఎంపిడిఒ వాసుదేవరరెడ్డి, ఆర్ఐ నారాయణమ్మ, మండల సర్వేయర్ శర్వాణి, విఆర్‌ఒ వినోద్, విలేజ్ సర్వేయర్లు మహేష్, నరేష్, శంకర్, ప్రజాప్రతినిధులు, రైతులు పాల్గొన్నారు.

బెలుగుప్ప : మండల పరిధిలోని తగ్గుపర్తి గ్రామంలో తహశీల్దార్ సి.షర్మిల అధ్యక్షత శుక్రవారం రెవెన్యూ సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజల నుంచి వనతులను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల కన్వీనర్ ప్రసాద్, నాయకులు తగ్గుపర్తి రాధాకృష్ణ, ఆవులెన్న మాజీ సింగిల్‌విండో అధ్యక్షులు వెంకటనాయుడు, మల్లికార్జున, పెద్ద తిప్పయ్య, ఆర్ఐ రమాదేవి, విఆర్‌ఒ ప్రదీప్, స్టోర్ డీలర్లు రాజగోపాల్, అశోక్, మాజీ జడ్పిటిసి పర్వతప్ప, మాజీ ఎంపిటిసి ఎర్రిస్వామి, వెంకటరెడ్డి, ఎఫ్ఎ వన్నూర్‌స్వామి, తదితరులు పాల్గొన్నారు.

నార్పల మండలంలో మాట్లాడుతున్న అధికారులు

పుట్లూరు మండలంలో వినతులను స్వీకరిస్తున్న అధికారులు

యల్లనూరు మండలంలో మాట్లాడుతున్న అధికారులు